
# ముటుకూరు వసుంధర



# నేడు

ఇత్తడి గ్లాసుమీద మూత పెట్టిన మూకుడు తీసి పక్కన పెట్టి అందులో మందు కొంచెం కూతురు చుక్క నోట్లో పోసింది రత్తాలు. చుక్క అతి కష్టం మీద ఆ మందుమింగి మళ్ళీ పడుకుంది. కూతురి వంటిమీద చెయ్యేసింది. వళ్ళు విపరీతంగా పేలిపోతున్నది. మూడు రోజుల్నించీ చుక్కకి జ్వరం. నిన్న రత్తాలు జీతం అందు కోగానే సంతోషంతో ఆ పది రూపాయలు కాగితం రొంటిన దోపుకున్నది. కూతుర్ని పట్టుకుని మెల్లిగా నడిపించుకుంటూ ఆస్పత్రికి వెళ్ళింది. డాకరు చుక్కని చూసి ఎర్రటి మందేదో గ్లాసులో పోసిచ్చాడు.

"వేరే యింజక్షన్ కూడా చేయించుకోవాలి, అది యిప్పుడు ఆస్పత్రిలో లేదు. బైట కొనుక్కోవాలి" అంటూనే మరొక రోగిని పరీక్షించడం ప్రారంభించాడు. రత్తాలు కంగారుగా "కొనుక్కు తెచ్చుకుంటాను బాబూ! రాసియ్యండి" అంది.... ప్రస్తుతం తన చేతిలో పది రూపాయలు వున్నాయి. వీటితో చుక్కను దక్కించుకోవాలి. తరవాత నెలంతా ఎట్లా గడవాలో? భగవంతుడే వున్నాడు... డాక్టరు ఒక్క క్షణం ఆశ్చర్యంగా రత్తాలుకేసి చూశాడు. చీటీమీద ఏదో నాలుగు అక్షరాలు గిలికి యిచ్చి పంపాడు. చుక్కను తీసుకొచ్చి యింట్లో పడుకోబెట్టి బజారుకి బయలుదేరింది రత్తాలు.

"ఆరు రూపాయల డెబ్బై పైసలు" అన్నాడు మందుల షాపువాడు. రత్తాలు బొడ్లోనించి పది రూపాయలు తియ్యబోయింది. కాని కాగితం ఎంతకీ చేతికి తగల్లేదు. వళ్ళంతా ముచ్చెమటలు పట్టేశాయి. "బాబూ!...." అంటూ ఏదో చెప్పబోయింది రత్తాలు. ఆమె మాట పూర్తి కాకుండానే చేతిలో సీసాలు లాక్కుని లోపల పెట్టేశాడు షాపు కుర్రాడు. "బాబూ! ...." అంటూ మళ్ళీ నోరు తెరిచింది రత్తాలు.

ప్రమాదీచ 1973 ఉగాది కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

"ఏం కావాలండీ! అంటూ మరోవైపు వెళ్ళిపోయాడు వాడు తిరిగైనా చూడకుండా.

రత్తాలు చేతులూపుకుంటూ యింటికొచ్చింది. దారి పొడుగునా తన నోటు దొంగిలించిన వాణ్ణే వాడి పూర్వీల్నీ, వాడి సంతానాన్ని తిడుతూనే వున్నది. ఆపదలో వున్న తనని పుసురుపెట్టి వాడేమీ బాగుపడడన్నది. తన బిడ్డకేమైనా అయితే తన సొమ్ము దొంగిలించిన వాడి బిడ్డకీ అదే కావాలని శపించింది.

"ఈ పూటకి ఈ గ్లాసులో మందేపోసి సాయంత్రంవెళ్ళి అమ్మగార్ని అడగాలి ఓ పది రూపాయలు. వచ్చే నెల జీతంలో పట్టుకొమ్మని" అంటూ స్వగతం చెప్పకుంది.

* *

సదరు "అమ్మగారు" అనబడే సరస్వతమ్మగారు నిన్న పుదయంనించీ ఒకే విషయంమీద బుర్ర బద్దలు కొట్టుకుంటున్నది. ఈ నెల ఏమైనా సరే అప్పు చేయగూడదనే దృఢ దీక్ష ఆవిడలో అలా బద్దలు కొట్టుకునేలా చేస్తున్నది. అవిడ అలా ఎంత తర్జన భర్జన పడినా, తన భర్తయున్నా ఒకానొక ప్రభుత్వ కార్యాలయంలో పై తరగతి గుమాస్తాయున్నా అయిన శ్రీ శ్రీ గోపాలరావుగారు తన చేతిలో పోసిన రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలా డెబ్బై అయిదు పైసల్లో ఈ నెల గడచిపోవాలంటే కొన్ని పాత బాకీలు బకాయైనా పెట్టాలి; లేదా కొన్ని కొత్త అప్పులైనా చేయాలి. ఈ రెండింటిలో ఏది వుత్తమ మార్గమో ఆవిడకి తేలలేదు. పాలవాడికి మూడు నెల్ల మొత్తం బాకీ వాడి బాకీ ఈ నెల తప్పకుండా తీర్చి తీరాలి. నిన్నటికి నిన్న జంకుతూ జంకుతూనే మెల్లగా గొణిగింది పాలు బొత్తిగా కలవడం లేదయ్యా: కాఫీలో" అని.

"పొడి కొంచెం తక్కువ వేసుకోండి అమ్మగారూ! బాగా కలుస్తాయి....అయినా ఈ గేదెలుకూడా ఎండిపోవచ్చాయిలెండి. కొన్ని ఇళ్లు మానేద్దామని నేనూ అనుకుంటున్నాను అంటూ వెళ్ళిపోయాడు. తనకి తలకొట్టేసినట్లయింది. తనే గనక లేకపోతే వాడంత నిర్లక్ష్యంగా సమాధానంచెప్పగలిగేవాడేనా? డబ్బుకి ఆట్టే యిబ్బంది కనకనే తను వాడు ఎంత నీళ్ళ పాలు పోసినా వాడిదగ్గరే పోయించుకుంటున్నది. ఆ సంగతి వాడికి తెలుసు. అవమానాన్ని దిగమింగడం తప్ప తను చేయగలిగేదేమీ

FREE !! **వజ్రాల హారాలు** ఉచితం !!

# పొరపాట్లు

పేరుగాంచిన ఒక పెద్ద వైద్యశాలలో ఒక డాక్టరుగారు ఒక వృద్ధురాలి కుడి కాలు తీసివేయుటకు బదులుగా ఆరోగ్యవంతమైన ఆమె ఎడమకాలు తీసివేశారట. తన పొరపాటును తెలుసుకున్న తర్వాత వ్యాధిగ్రస్తమైన కుడికాలునుకూడ చేసించి ఆమెను కాళ్ళులేని కుంటిదానిగా వదిలివేస్తారట. వైద్యుని పొరపాటువలన పాపం ఆ వృద్ధురాలు రెండు కాళ్ళను పోగొట్టుకొనినది. ఇంకొక వైద్యశాలలో బ్రతికియున్న బిడ్డను ప్రాణము లేదనుకొని శవాల కోసం కేటాయించిన గదిలో ఉంచారట.

చిన్న బాలుడొకడు తల్లిని బెదిరించాలని ఆమె వెనుకనుండి పొయ్యిలో మండుతున్న కొరివితో ఆమె చీర చెంగును తాకాడు, నైలాన్ చీర క్షణములో అంటుకుని తల్లిని ఆహుతి తీసుకొనింది.

త్రాగుబోతు డ్రైవరు ఒక అంబాసిడర్ కారును ఇష్టంవచ్చినట్టు నడిపిస్తు అమాయకంగా చెరుకుగడ్డ నములుతూ రోడ్డు పక్కన నిలుచున్న పల్లెటూరి రైతును గుద్దుకుని అటు పిమ్మట ఒక తాటి చెట్టునుండి కొట్టుకుని డ్రైవరు రైతు ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఒకడు త్రాగి మత్తెక్కినందువలన మరియొక అమాయకుడు నిండుప్రాణాన్ని కోల్పోయాడు.

ఇటువంటి సంఘటనలు జీవితములో అనేకసార్లు చూస్తుంటాము. బ్రతుకులో పొరపాట్లు చేసేవారు కొల్లలుగా కనిపిస్తుంటారు. వారు చేసిన పొరపాట్లవలన రోహిణీ కార్తెలో ఎన్ని ఇళ్ళు అగ్నికి ఆహుతైపోతున్నాయి, త్రాగుబోతు డ్రైవర్లవలన ఎన్నెన్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

అయితే వీటన్నిటికన్న ఘోరమయిన పొరపాటు మానవుడు తన రక్షణగూర్చి వాయిదా వేయుటవలన కలుగుతున్నది. నిత్య జీవము లేక నిత్య నరకమో వీటి మధ్య ఎన్నిక చేసుకొనుటలో చాలామంది కాలాన్ని వాయిదా వేస్తున్నారు. తనభూమిబహుసంవృద్ధిగా పండిన రైతొకడు ఇలా ఆలోచించాడు. నా పంట సమకూర్చుకొనుటకు నాకే స్థలము చాలదు గనుక నా కొట్లువిప్పి వాటికంటె గొప్పవాటిని కట్టించి అందులో ధాన్యమంతటిని ఆ ఆస్తినంతటిని సమకూర్చుకొని "ఓనా ప్రాణమా! అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకోసం సమకూర్చబడియున్నది. సుఖించుము, తినుము, తాగుము సంతోషించుము అని చెప్పుకొందుననుకొనెను. అయితే దేవుడు "వెఱ్ఱివాడా! ఈ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు. నీవు సిద్ధపరచినవి ఎవనివగునని?" అతనిని ప్రశ్నించియున్నాడు. అలాగే ధనవంతుడొకనిని 'నేవిస్తారమైన ధనమును విడిచిపెట్టి నన్ను వెంబడించు" అని క్రీస్తు ఆజ్ఞాపింపగా దానికి అతను లోబడనొల్లక క్రీస్తును తన ఆస్తిని వెంబడించాడు.

ఆరోగ్యమైన కాలిని తీసివేయుటం, బ్రతికున్న బిడ్డను శవాల గదిలో ఉంచటం, మండుతున్న కొరివితో ఆటలాడి మనిషి ప్రాణానికి ముప్పుతేవడం, తప్పత్రాగి కారు నడపడంచేత కాక అమాయకులమీద పోనియుటం, చిన్న నిప్పురవ్వను ఆర్పకుండ వందలాది గుడిసెలను దహనం చేయటం ఇవన్నీ గొప్ప పొరపాట్లు.

అయితే వీటన్నిటికన్న గొప్ప పొరపాటు దేవునిని తెలుసుకొనుటకు కాలం వాయిదా వేయటం. ఈ పొరపాటువలన జీవిత కాలములో మాత్రం కాదు, జీవితం చాలించిన తరువాత అంతులేని ఆవేదనకు గురికావలసి యుంటుంది.

ప్రియపాఠకా! ఈనాడే మిక్కిలి అనుకూలమైన సమయం, ఈ నాడే ఆ రక్షణ దినం, రక్షకునిగూర్చి తెలుసుకొనుటకు కాలం వాయిదా వేయకు. మరణం ఎవ్వరికి కబురంపి రాదు. ఈ తరుణం సద్వినియోగం పరచుకోగలవా!

చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధన మీద చక్కటి సర్టిఫికెటు పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన పుస్తకాలు కావాలన్నా ఒక కార్డు మీద మీ అడ్రస్ స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులు కూడా మావే.

HOPE

ఇదీ అడ్రస్ :
**ఎస్. జాన్ డేవిడ్**
నిరీక్షణ, పోస్టు బాక్సు: 12.
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

A.M.G


Gospel Message Inserted by
*Mr. S. John David, "NIREEKSHANA" Chilakaluripet, Guntur Dt: A. P.*

## నీడలు

లేకపోయింది. వాడి డబ్బు వాడిమొహాన విసిరిగొట్టి "యింక నీకూ నీ పాలకీ ఓ నమస్కారం. యివాళనించీ మేం సీసాల పాలు పోయించుకుంటున్నాం" అనగలిగితే ఎంత బాగుండును! .... ప్రతినెలా మొదటి వారం యిలాటి ఖరీదైన వూహలు చెయ్యడం సరస్వతికి అలవాటు....కిరాణా కొట్టువాడు– మరీ కొరకరాని కొయ్య. పోయిన నెల బాకీ పూర్తిగా చేతిలో పడితేనే యీ నెల సరకులు తూచేది .... ఇంటద్దె రెండు నెల్లది బాకీ వుంది. ఫోం చేస్తూ వుంటే గలగల మంటూ పైనించి సున్నంరాలి విస్తట్లో పడుతూ వుంటుంది. బాగుచేయించమని అడగాలి. అంటే ముందు అతనికి బకాయి వుండగూడదు....

ఛీ, ఛీ, ఏం జీవితం; ఒక్కసారి ఏ లాటరీలోనన్నా కనీసం అయిదొంవలు. ఓన్లీ ఫైవ్ హండ్రెడ్—తగిలితే ఎంత బాగుండును! యీ అప్పులన్నీ తీర్చేసి హాయిగా ఏ చీకూ చింతా లేకుండా వుంటే తినొచ్చు. లేకపోతే పస్తుపడుకోవచ్చు....అని ఎన్ని సార్లు అనుకున్నది సరస్వతి. కాని అది తీయని కలగానే మిగిలిపోయింది.

రత్తాలు గుమ్మంలో అడుగు పెట్టే సరికి అమ్మగారు బుర్ర బద్దలు కొట్టుకోవడం యింకా పూర్తికాలేదు (మెత్తగా ఒదిగి ఒదిగి అడుగులు వేసుకుంటూ ఒకవారగా మాట్లాడకుండా నిల్చుంది. రత్తాలు రత్తాలు వినయం సరస్వతికి కొత్తగా అనిపించింది. బహుశా పొద్దున ఎగ్గొటినందుకు ఏమీ అనుకోకుండా ఈ అతి వినయం ప్రదర్శిస్తున్నదేమో. ఒకపూట రెండు




"వసంత శోభ"

చిత్రం : ఈశ్వర్, కాకినాడ

అంట్లగిన్నెలు ఎక్కువ పడితే సణిగే రత్తాలుని ఇప్పుడు తను మాత్రం ఎందుకు క్షమించాలి?

"ఏమే, పొద్దున్న రాలేదేం?" అంటూ వురిమింది సరస్వతి.

"మా పిల్లదానికి జొరంగావుంటే డాట్టరు కాడికి పిలుసు కెళ్ళానమ్మా.... అమ్మా! ఏవో బజారు మందులు కొనాలని సెప్పాడమ్మా డాట్టరు ఒక్క పది రూపాయలుంటే యిప్పించండమ్మా. వచ్చే నెలల్లో పట్టుకుందురు గాని" అంటూ ఒకే వూపులో చెప్పేసింది రత్తాలు. తను ఆలస్యం చేస్తే అసలు తను చెప్పేందుకూడా అవకాశం యివ్వరు అమ్మగారు.

"జ్వరం అంటోంది. కొంపతీసి నిజం కాదుగదా!" అంటూ ఒక్క క్షణం తటపటాయించింది సరస్వతి. కాని మరుక్షణంలో ఆవిడ కళ్ళముందు పాలవాడూ, కిరాణావాడూ తను డబ్బు యివ్వకపోతే వాళ్ళ సృష్టించబోయే దృశ్యాలూ అన్నీ మనసులో మెదిలాయి. వెంటనే ఆవిడ ఉగ్రురాలయింది. అవిడకి ఇది దారుణమైన దోపిడీ విధానంగానూ, కేవలం తన మంచితనాన్ని "క్యాష్" చేసుకోడంగానూ కనిపించడం ప్రారంభించింది.

"ఏవిటీ? పది రూపాయలా? ఇక్కడేం డబ్బులు కోళ్ళేరుకు తింటున్నాయనుకున్నావా? నువ్వు చేసే యింతోటి పనికి ఎడ్వాన్సులు గావాలా ఎడ్వాన్సులు. నువ్వు చేస్తే చెయ్యి లేక పోతే మానేయి యింకొకళ్ళని పెట్టుకుంటాం. అంతేకాని అన్నప్పుడల్లా డబ్బులు కక్కడానికి మేమేం దొంగ నోట్లు అచ్చెయ్యడం లేదు తల్లీ, వెళ్ళు వెళ్ళు" అన్నది.

రత్తాలు ఏదో చెప్పబోయింది. యింతలోకే సరస్వతి మళ్ళీ "చూడు రత్తాలూ! ఆ విషయం మరి ఎత్తకు. యిప్పుడు మా సరోజ పెళ్ళి చూపులు. యింకో గంటలో పెళ్ళి వారొస్తారు. కొంచెం పని వుంటుంది. నువ్వు పని చేస్తావా? లేకపోతే మా తిప్పలు మమ్మల్ని పడమంటావా? చెప్పు" అంది.

రత్తాలు మారు మాట్లాడకుండా పెరట్లోకి వెళ్ళి గిన్నెలు ముందేసుకు కూర్చుంది.

* * *

చుక్క మెల్లిగా కళ్ళు తెరిచింది. పక్కనే గ్లాసుంది. తానొచ్చేలోగా ఆ గ్లాసులో మందు ఖాళీ చెయ్యమని చెప్పి వెళ్ళింది. అమ్మ, చెయిజాపితే అందుతుందని గూడా చెప్పింది. కానీ చెయ్యిజాపే వోపికగూడా లేదు తనకి. అలాగే మగ

తగా పడివుంది. వున్నట్టుండి ఏదో అలికిడైతే కళ్ళు విప్పి చూసింది.

"ఏటలగ పడుంటావ్? ఏమైనాదేటి వంటోని?" అన్నాడు ఎదురుగా నిలబడ్డ నారిగాడు.

మూడు రోజుల్నించీ జొరం వత్తుందాదయ్యా! నువ్వా యింటికి రాకపోతివి. అమ్మకేమో దిక్కుతోచక పడుండాది. యియాలే ఆస్పత్రి కెల్లొచ్చీసాం. అదిగో ఆ మందిచ్చారు. కొంచెం అదిల గందుకో అయ్యా; అంది చుక్క.

నారిగాడు యిత్తడి గ్లాసు కేసిచూశాడు. దాన్ని పటుకుని ప్రేమగా, జాలిగా, కూతురికేసి చూస్తూ మంచంవేపు ఒక్కడగు సేశాడు. ఇంతలో హఠాత్తుగా వాడి చూపు గ్లాసు మీది నుంచి పాకి మంచం తలాపు దిక్కున రెపరెప లాడుతున్న పది రూపాయల నోటు మిద వాలింది. చుక్క చూడకుండా గటుక్కున దాన్ని బొడ్లో దోపుకుని—

"మి అమ్మ యాడకెల్లిందే?" అన్నాడు.

"అమ్మ పని కెల్లిందయ్యా! నువు కాసేపు యాడే కూకో. నాకు దైర్నం గుంటది" అంది చుక్క.

"నానేటి సేత్తనే. బేగెల్లి మీ యమ్మని పంపుతానుండు" అంటూ చుక్క పిలుస్తున్నా వినిపించుకోకుండా కల్లు పాకవైపు వెళ్ళిపోయాడు నారిగాడు.

* * *

సరోజని చూడ్డానికి పెళ్ళివారు వచ్చారు. పెళ్ళికొడుకూ, అతని తల్లీ, తండ్రీ, మేనత్తా వచ్చారు. రత్తాలు సహాయంతో సరస్వతి అతిధి మర్యాదలన్నీ సక్రమంగా నెరవేర్చింది. పెళ్ళికొడుకు మేనత్త సరోజ ప్రతి కదలికనీ కనిపెడుతూనే వుంది. కాఫీ అందించడానికి దగ్గరగా వచ్చినప్పుడు పెళ్ళి కూతురి మెడమీద సుడులేమైనా వున్నాయేమో పరీక్షచేసింది. పాటలు పాడించడం. ప్రశ్నోత్తరాలూ. వగైరా తతంగమంతా పూర్తయింది. సరోజని లోపలికి తిసికెళ్ళారు.

పెళ్ళికొడుకు గాలి పీల్చుకుంటానని అలా బైటికి వెళ్ళాడు. కాబోయే వియ్యంకులిద్దరూ ఇక వ్యవహారంలోకి దిగారు. అంకెకూడా కలిసింది. తథాస్తు అనుకున్నారు.

"ఆ లాంఛనాల డబ్బేదో యిప్పుడే యిప్పిస్తే, ఎలాగూ సిటీకి వచ్చాం గనక ఆ వస్తువులు కొని పట్టుకెళ్ళి పోదామని మా అభిప్రాయం బావగారూ!" అన్నాడు పెళ్ళికొడుకు తండ్రి వరస కలిపేస్తూ.

గోపాలరావుకి మతిపోయింది.

"అంత డబ్బు అకస్మాత్తుగా...." అంటూ నీళ్ళు నమిలాడు.

"పోనీ, కనీసం ఓ అయిదొందలయినా యిప్పించండి. యీ పూళ్ళో మంచి స్మగుల్డ్ గడియారాలూ అవీ దొరుకుతాయటగదా. పట్టికెళ్ళిపోతాం' అన్నాడు వ్యవహారంలో మొహమాటం పనికిరాదని.

ఏమీ మాట్లాడలేని గోపాలరావు "ప్రయత్నిస్తాను" అన్నాడు నీరసంగా.

* * *

చంద్రశేఖరమూర్తి గెజిటెడ్ ఆఫీసరు. దాదాపు నెలకో తొమ్మిది వందలు సంపాదిస్తాడు. భార్య కూడా చదువుకున్నది కావడంవల్ల చక్కగా అధునిక పద్ధతులతో కుటుంబాన్ని యిద్దరు పిల్లలకి పరిమితం చేసుకున్నాడు. పండులాంటి పదేళ్ళకొడుకు రామూ, పువ్వులాంటి అయిదేళ్ళ పాప బేబీ, ఓ ముచ్చటైన బుల్లికారూ, చక్కని చిన్న సొంత ఇల్లూ అతని అదృష్టానికి నిదర్శనాలు. ఆఫీసరునన్న అహంకారం లేకుండా చిన్నా పెద్దా ఉద్యోగస్తులందర్నీ అవసరాల్లో ఆదుకొంటాడు.

గోపాలరావు వచ్చేటప్పటికి చంద్రశేఖరమూర్తి చాలా దిగులుగా వున్నాడు. ఆ దిగులుకు కూడా చాలా బలమైన కారణమే వుంది. పక్కింట్లోవున్న తన కో-ఆఫీసర్ పూరికెళ్తోంటే వాళ్ళ "రేడియో-కం-టేప్ రికార్డర్" అతను తీసుకున్నాడు రెండురోజులు సరదాగా పుంటుందని. యివాళ వుదయం అతను యింట్లో లేడు. అతని భార్య ఏదో కావలసి అటకపైన వున్న ట్రంకు పెట్టెను కిందకి దింపమని రామూకి చెప్పింది. వాడు ఆయాసపడుతూ దాన్ని దింపుతున్నాడు. దింపుతూ దింపుతూ మధ్యలో బరువు మొయ్యలేక ఆ ట్రంకు పెట్టెని రేడియో రికార్డరుమీద పడేశాడు. రేడియో రికార్డరు పచ్చడయింది. మూర్తి యింటికి వచ్చినప్పటినించీ రామూ అతన్ని తప్పుకుని తప్పుకుని తిరుగుతున్నాడు. మూర్తి వెంటనే దాన్ని రేడియో షాపుకి పట్టుకెళ్ళి చూపించాడు. అందులో పది రూపాయల వస్తువులు కూడా పనికొచ్చేది లేదని తీర్పు యిచ్చేశాడు షాపులో వుండే అతను. అప్పటినించీ దిగులుగా వున్నాడు మూర్తి. కొడుకు మొహం చూస్తే ఏం అఘాయిత్యం చేస్తాడో అనేలా వున్నాడు. వాడినేమీ అన బుద్ధి కావడం లేదు అతనికి "వెధవది — ఒక్క పదిహేను వందల రూపాయలు వుంటే తనమిత్రుడికి సమాధానం చెప్పుకోగలడు డబ్బు పోతున్నందుకు తనకేమీ బాధ లేదు కాని మాట....రేపు మధ్యాహ్నానికల్లా తన మిత్రుడు తిరిగివస్తున్నాడు. అప్పటికంతా డబ్బు సేకరించి వుంచుకోకపోతే తను అతనిముందు తలెత్తుకోలేడు.

గోపాలరావు వచ్చేసరికి డబ్బుకోసం యిల్లిల్లూ తిరిగి అప్పుడేవచ్చి ఉస్సురంటూ కూర్చుండిపోయాడు చంద్రశేఖరమూర్తి.

"ఏంటి సార్, అలా వున్నారు?" అన్నాడు పలకరింపుగా గోపాలరావు.

"ఏం లేదులెండి. కొంచెం అలసటగా వుంది. అంతే. ఏవిటిలా వచ్చారు?" అన్నాడు మూర్తి. గోపాలరావు తన తాబేదారు. అతనిముందు బైట పడడం మూర్తికి ఏ మాత్రం యిష్టంలేదు.

గోపాలరావు మెల్లిగా వచ్చిన పని బైట పెట్టాడు. మూర్తికి వళ్ళు మండింది.

"నా దగ్గర ప్రస్తుతం అంత డబ్బు లేదండి. ఒక పని చేయండి. ఈ వీధిచివర ఒక మార్వాడీ వున్నాడు. వాడి దగ్గరికి వెళ్ళి ట్రై చేయండి. వస్తాను. కొంచెం పనుంది" అంటూ లోపలికి వెళ్ళాడు మూర్తి.

* * *

చుక్క చచ్చిపోయింది. దాన్ని చచ్చిపొమ్మని తనే శపించానన్న సంగతి రత్తాలుకు తెలీదు. "రాతిగుండె మడిసి" అంటూ సరస్వతిని తిట్టిపోసింది.

సరోజ లేచిపోయింది. మాటమీదమాట వచ్చి యీ సంబంధం తప్పిపోగానే యిక తల్లిదండ్రులు తనకి పెళ్ళి చెయ్యలేరని తెలుసుకుని ఆ నిర్ణయానికొచ్చింది. గోపాలరావుకి తన తప్పిపోయిన వియ్యంకుడిమీద కోపం రాలేదు. చంద్రశేఖరమూర్తి ఆనాడు తనకే డబ్బు సరివుంటే.. "డబ్బు మనుషులు.మనసు, మమత, మానవత్వం తెలీని బ్రతుకులు.... థూ" అనుకున్నాడు.

రామూ యింట్లోంచి పారిపొయ్యాడు. మూర్తి స్నేహితుడు వచ్చాక మాటా మాటా పెరిగాయి. అసహాయ స్థితిలో మూర్తి తన కోపం అంతా రామూపై ప్రదర్శించాడు. దెబ్బలకు జడిసి వున్న ఒక్కగా నొక్క కొడుకు యింట్లోంచి పారిపోయ్యాడు.

"సభ్య సమాజం, మిత్రులు ....ఛీ" అంటూ గొణుక్కున్నాడు మూర్తి.

★

